నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 18 జనవరి 2025 | పేజీలు 8

## అక్రమ లేఅవుట్‌లపై అధికారుల చర్యలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం లోని మదురుపాడు, సర్వేనెంబర్ 204, 208, 209, 210, 211లో గల విస్తీర్ణం 19.19 ఎకరాలు, ముసునూరు టీచర్స్ కాలనీలో గల సర్వేనెంబర్ 1919లో విస్తీర్ణం 2.5 ఎకరాల అక్రమ లేఅవుట్లను మునిసిపల్ అధికారులు గుర్తించారు. లే అవుట్ పరిధిలో గల ప్లాట్లు సరిహద్దు రాళ్ళను రోడ్లు, కాలువలను జేసీబీ ద్వారా తొలగించామని అధికారులు తెలిపారు. సదరు లేఅవుట్లలో ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈ లేఅవుట్‌లో నివాసముంటున్న ప్రజలకు తెలియజేసినట్లు తెలిపారు.

## పగలే వెన్నెల..

### పగటి వేళల్లో లైట్ల వెలుగులు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండలంలోని పలు గ్రామాల్లో పట్టపగలే వీధిలైట్లు వెలుగులు నింపుతున్నాయి. మండలంలో 17 పంచాయతీలు ఉండగా ప్రతి పంచాయతీలో ఈ పరిస్థితి కనిపిస్తుంది. కొన్ని గ్రామాలలో సిబ్బంది ఉదయం లైట్లు తీసి వేస్తున్నప్పటికీ.. కొన్ని గ్రామాల్లో మాత్రం నిరంతరాయంగా 24 గంటల పాటు వెలుగుతున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు ఈ విషయంపై ప్రజలు వివరించినా.. పట్టించుకోవడం లేదని ఆయా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో నిరంతరాయంగా విద్యుత్తు వెలుగులు ఉండడంపై సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామంలో విద్యుత్ శాఖ సిబ్బంది సక్రమంగా పని చేయకపోవడంతో పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తులకు గురవుతున్నాయని స్థానికంగా ఉన్న ప్రజలు చెబుతున్నారు. అటు పంచాయతీ అధికారులు, ఇటు విద్యుత్ శాఖ సిబ్బంది సక్రమంగా పని చేయకపోవడంతో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయని తెలుస్తుంది. విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ అధికారులు స్పందించి గ్రామాల్లో పగటి వేళల్లో విద్యుత్ దీపాలను ఆర్పివేయాలని, రాత్రి వేళల్లో మాత్రమే దీపాలను వెలిగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



ప్రభుత్వ ఆసుపత్రుల్లో..

## మెరుగైన వసతుల కల్పనే లక్ష్యం

- 15 రోజుల్లో వెంకటాచలం సీహెచ్‌సీకి సీఎస్ఆర్ నిధులతో పరికరాలు
- త్వరలోనే పొదలకూరు సీహెచ్‌సీలో డయాలసిస్ సేవలు
- వెంకటాచలం సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

*వెంకటాచలం, మేజర్‌న్యూస్ :*

వెంకటాచలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులు కల్పిస్తున్నామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వెంకటాచలం సీహెచ్‌సీ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ.. ఆస్పత్రి ఆవరణలో అడవిని తలపించేలా ఉన్న చెట్లను తొలగించడంతోపాటు మార్చురీ గదికి సిమెంట్ రోడ్డు వేయించామన్నారు. సెంబ్ కార్ప్ కంపెనీ సహకారంతో రూ.53 లక్షలతో 15 రోజుల్లో పరికరాలు సమకూర్చబోతున్నామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన పరికరాల కోసం ఎస్ఈఐఎల్ (సెంబ్ కార్ప్) కంపెనీ రూ.1.90 కోట్లు ఖర్చుపెడుతోందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల లోనే కాన్పులు జరిగేలా క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో త్వరలోనే మంత్రి సత్యకుమార్ యాదవ్

-మిగతా 2లో

స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛత దివస్

## కార్యక్రమం



లోపల పేజీలో

సహకార శాఖ

## డైరీ ఆవిష్కరణ



లోపల పేజీలో

అనుమతి లేని నిర్మాణాలకు

## నోటీసులివ్వండి

### కమిషనర్ సూర్యతేజ



*నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :*

నగరపాలక సంస్థ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు, అదనపు అంతస్తులు, ఇతర కట్టడాలను గుర్తించి ఆయా యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్యతేజ పట్టణ

-మిగతా 2లో

## డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాం

### ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి తనవంతు కృషి చేసి రూపురేఖలు మార్చుతానని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. త్వరలో రూ.5 కోట్లతో నిర్మించనున్న నూతన భవనాలు, ల్యాబ్, ప్రహరీ తదితర నిర్మాణ పనులకు సంబంధించి ఆయన శుక్రవారం కళాశాల్లోని స్థలాన్ని పరిశీలించారు. ఇంజనీరింగ్ అధికారులు రూపొందించిన భవన నిర్మాణాల ప్లాన్ మ్యాప్ పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. కళాశాల ప్రాంగణం పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, వాటిని ముందుగా జంగిల్ క్లియర్ చేసి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పనుల నాణ్యతా ప్రమాణాల విషయంలో కాంట్రాక్టర్, అధికారులు రాజీ పడరాదన్నారు. కళాశాల ప్రాంగణం 15 ఎకరాల్లో ఉందని, సర్వాంగ సుందరంగా చేసుకోవచ్చన్నారు. ఉన్న నిధులను దశలవారీగా ప్రాధాన్యత క్రమంలో వినియోగించాలన్నారు. ఈ నిధులు సరిపోకపోతే.. తన నిధులు, ఎంపీ నిధులతో కళాశాలను అన్నివిధాలా అభివృద్ధి చేస్తానన్నారు. పంచాయతీ బస్టాండ్ కూడా అధ్వాన్నంగా ఉందని

-మిగతా 2లో

అనధికార లేఅవుట్స్‌పై

## దూకుడుగా వ్యవహరిస్తాం

### నుడా చైర్మన్ కోటంరెడ్డి



ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న లేఔట్స్‌ని డీమాలిష్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

వివరాలు 2లో

# స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛత దివస్ కార్యక్రమం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రతినెల మూడవ శనివారం జిల్లా అంతా స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛత దివస్ కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి స్వచ్ఛతా కార్యక్రమాలపై చేపట్టవలసిన అంశాలపై దిశా నిర్దేశం చేశారు. స్వచ్ఛత కార్యక్రమాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతిస్తుందని ప్రతి మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛత దివస్ కార్యక్రమాలలో ప్రజలు ఎక్కువగా భాగస్వాములు అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో, పట్టణాలలో వీధులను, డ్రైనేజీలను, త్రాగునీటి వనరులను, ఓహెచ్ఎస్ఆర్లను శుభ్రపరచడం చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికే మంజూరు చేసిన సోక్ పిట్లపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ గ్రౌండ్ అయ్యేవిధంగా చూడాలని డ్వామా అధికారులకు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్య శాఖ అధికారులు, సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు కూడా పరిశుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలపై ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయాలన్నారు. పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, గ్రామీణాభివృద్ధి, డ్వామా, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో కీలక పాత్ర వహించాలని, ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలన్నారు. ప్రతి శాఖలో ఈ కార్యక్రమాలను సమన్వయ పర్చడానికి ఒక నోడల్ అధికారిని నియమించామని తెలిపారు.

# అనధికార లే అవుట్స్‌పై దూకుడుగా వ్యవహరిస్తాం

### నుడా ఛైర్మన్ కోటంరెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న లేఔట్స్‌ని డీమాలీష్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. అనధికార లే అవుట్‌లలో ప్రజలు ఎవరూ ప్లాట్లు కొనొద్దని.. అయన పిలుపునిచ్చారు. నుడా అధికారులతో ప్రత్యేకంగా తన చాంబర్లో సమావేశమైన ఆయన.. పలు ఆదేశాలు జారీ చేశారు. అనధికారకంగా ఉన్న మరో 44 లేఔట్లను గుర్తించామని, వాటిని కూడా డెమోలిష్ చేసేందుకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు వెల్లడించారు. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నుడాలో నూతన సంస్కరణలు తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. నుడా అనుమతులు లేకుండా.. లేఔట్స్ వేసిన వారికి ఇప్పటికే నోటీసులు ఇచ్చామని, వాటిని డీమాలిష్ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు.

8 నియోజకవర్గాల పరిధిలో ఇప్పటికే 260కి పైగా లేఔట్స్ గుర్తించగా కొత్తగా మరో 44 గుర్తించామన్నారు. ఈ లే అవుట్స్‌లో హద్దురాళ్ళు పీకేసి.. ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు. నుడాను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు కోటంరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఓ హిమబిందు, సెక్రటరీ పెంచల్ రెడ్డి పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆస్పత్రుల్లో

# మెరుగైన వసతుల కల్పనే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)




చేతుల మీదుగా డయాలసిస్ సెంటర్ ప్రారంభించబోతున్నామని తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రభుత్వ ఆస్పత్రులను పట్టించుకున్న పాపానపోలేదని, టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఇటు ప్రభుత్వ నిధులతోపాటు అటు ప్రైవేటు కంపెనీల సీఎస్ఆర్ నిధులతో సాధ్యమైనన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నా మని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో వైద్య అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ఆరోగ్య కేంద్రంలో

# మహిళల ఉద్యోగస్తులు మధ్య ఘర్షణ




**నెల్లూరు రూరల్, మేజర్ న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం సౌత్ మోపూర్ గ్రామంలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు మహిళా సిబ్బంది మధ్య ఘర్షణ వాదోపవల మధ్య తోపులాటలో స్టాఫ్ నర్స్ కుమారి సాటి ఉద్యోగస్తురాలపై విచక్షణ రహితంగా బాధితురాలపై ప్రశ్నించగా డాక్టర్ను కూడా లెక్క చేయకుండా వారి మీద కూడా ప్రవర్తన చేసిన కుమారి ఇలాంటి వ్యక్తులు మా గ్రామంలో ఉద్యోగస్తులుగా ఉండడం గ్రామస్తులు బాధాకరంగా ఆలోచిస్తున్నారు. ఇలాంటి వ్యక్తులపై నెల్లూరు జిల్లా వైద్యాధికారి విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోకపోతే గతంలో పేషంట్ల మీద కూడా ఇటువంటి దురుసు ప్రవర్తన చేసే అవకాశం ఉంది గతంలో చేసినా కూడా మానవతా దృక్పథంతో గ్రామస్తులు చూసిచూస్నట్లుగా ప్రవర్తించారు. ఇప్పుడు సౌత్ మొబైల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాటి ఉద్యోగస్తులపై జరిగిన విషయాన్ని ఖండిస్తూ గ్రామస్తులు కూడా ఆరోగ్య కేంద్రానికి వెళ్లి ఆందోళన చేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని విచారణ జరిపి తగు విచారణ జరిపించి సౌత్ మోపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో ఉన్న ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# అనుమతి లేని నిర్మాణాలకు నోటీసులివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ఆత్మకూరు బస్టాండు, జేమ్స్ గార్డెన్, రామ్మూర్తి నగర్, రామలింగాపురం తదితర ప్రాంతాలలో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించాలని శానిటేషన్ విభాగం అధికారులు సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ వంద శాతం జరపాలని, గార్బేజ్ పాయింట్లు, ఫ్లోర్ పాయింట్లు లేకుండా ప్రతి వీధిని పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించి, ప్రతి ఒక్కరూ తమ ఇంటి డ్రైన్‌కు అనుసంధానం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా రోడ్ల వెంబడి డంపు చేసి ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేలా విద్యుత్ శాఖ వారికి తెలియజేయాలని కమిషనర్ సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తున్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనధికార ఫ్లెక్సీలు, ప్రచార ప్రకటనల బోర్డులను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం స్థానిక రామలింగాపురం కూడలిలోని అన్నా క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా క్యాంటీన్లో ప్రజలకు అందుతున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్‌మోహన్ రావు, ఈఈ రహంతు జానీ, హార్టికల్చర్ ఏడీ ప్రదీప్ కుమార్, రెవిన్యూ ఆఫీసర్ ఇనాయతుల్లా, అసిస్టెంట్ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ ప్రకాష్ బాబు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నెల్లూరు నుండి గోమాంసం ఎగుమతులపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించాలి

### బీజేపీ నమామీగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** వారం రోజుల క్రితం నెల్లూరులో కేరళకు ఎగుమతి చేసేందుకు సిద్ధంగా ఉన్న గోమాంసంతో నిండిన కంటైనర్‌ను మున్సిపల్ అధికారులు పోలీసులు పట్టుకున్నారు. కంటైనర్‌లో 5 వేల కేజీల గోమాంసం ఉన్నట్లు మున్సిపల్ వైద్యశాఖ అధికారులు ధృవీకరించారు. ఒక కంటైనరే కాకుండా మరో కంటైనర్‌లో సగభాగం గోమాంసంను పట్టుకున్నట్లు ప్రజలలో చర్చ జరుగుతుంది. నెల్లూరులో మాయమైపోతున్న గో సంపదను మాంసం ఎగుమతులు చేసే ఒక మాఫియా తరలించుకుపో తున్నట్లు నిర్ధారణ అయింది. ఇప్పటి వరకు గోవులు కనిపించ లేదంటే మున్సిపల్ అధికారులు తీసుకుపోయారని భావిస్తూ వచ్చారు. నెల్లూరులో పెద్దఎత్తున గోమాంసం పట్టుపడడంతో ఉన్నతస్థాయి అధికారులు దర్యాప్తు జరపాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్నామని బీజేపీ నమామీగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ పేర్కొన్నారు. గోవధ నిషే ధానికి భారతీ య జనతా పార్టీ కట్టుబడి ఉందని, ప్రత్యేకించి పోలీసు శాఖ స్పందించి గో మాఫియాను నిర్మూలించాలని రమేష్ విజ్ఞప్తి చేశారు.

# డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)



అభివృద్ధి చేస్తానన్నారు. ఒకటిన్నర సంవత్సరంలో నియోజకవర్గంలో సీసీ రోడ్లు పూర్తి చేస్తానన్నారు. ఉదయగిరి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించానని, భవిష్యత్‌లో ఈ ప్రాంత రూపురేఖలు మార్చుతానన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు, ఇంజనీరింగ్ అధికారులు, నాయ కులు కన్వీనర్ బయన్న, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శేఖర్, బొజ్జ నరసింహులు, గడ్డం శ్రీనివాసులు, బొజ్జ గణ, నల్లిపోగు నరసింహులు, సహిత్, సంధాని, తుమ్మల కిరణ్, చింతలబోయిన శివకృష్ణ యాదవ్

# యువత క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

▶▶ ప్రశ్నించడం అలవరుచుకోవాలి ▶▶ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** యువత క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని, ప్రశ్నించడం అలవరుచుకోవాలని స్థానిక బిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, యువ పారిశ్రామికవేత్త బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆత్మకూరులో సంక్రాంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించిన ఆటలపోటీల్లో విజేతలకు శుక్రవారం సాయంత్రం జరిగిన ముగింపుసభలో ఆయన అతిథిగా పాల్గొని బహుమతీప్రదానం గావించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నాయకుడు వాగాల శ్రీహరి అధ్యక్షతన జరిగిన సభలో తారక్‌నాథ్‌రెడ్డి ప్రసంగిస్తూ ఆటలు, క్రీడలు యువతలో మానసికోల్లాసం కల్పిస్తాయని, అదే విధంగా విద్య, జీవనశైలి, ఉపాధి తదితర అంశాల్లో కూడా యువత వ్యవహరిస్తే సత్ఫలితాలు సాధ్యమని ఆయన పేర్కొన్నారు. సమాజంలో అన్ని అంశాలపట్ల యువత తగిన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ విషయమైనా ప్రశ్నించే నైజం అలవరుచుకోవాలని, తద్వారా ప్రయోజనాలుంటాయన్నారు. యువత, విద్యార్థులు ఆటలు, క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, తద్వారా బహుళ ప్రయోజనకరమన్నారు. ఆటలు, క్రీడల వలన దేహదారుఢ్యం, క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం, ప్రశాంతతలతోపాటు విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఉంటుందని తారక్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. యువత రాజకీయ, సామాజిక అంశాలపట్ల తగిన అవగాహన పెంపొందించుకోవడం ఆవశ్యకమన్నారు. ఆత్మకూరులో డివైఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు గత 42సంవత్సరాలుగా సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించడంఒ అత్యంత అభినందనీయమన్నారు. పండుగల సందర్భంగా యువత చెడువ్యసనాల వైపు దృష్టి సారించకుండేలా ఈ పోటీలను నిర్వహించడం సంతోషదాయ కమని, డివిజన్, జిల్లా స్థాయి నుండి కూడా క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమన్నారు. డివైఎఫ్ఐ ఆటలపోటీలకు తనవంతుగా భవిష్య త్తులో కూడా సంపూర్ణ సహకాయ మందిస్తానని తారక్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులో నిర్వహిస్తున్న డివైఎఫ్ఐ ఆటలపోటీలు యువతకు ప్రోత్సాహకరమేకాకుండా అందరికీ ఆదర్శవంతమని కూడా ఆయన పేర్కొన్నారు. అనంతరం క్రికెట్, షటిల్, వాలీబాల్ తదితర పోటీల్లో విజేతలకు తారక్‌నాథ్‌రెడ్డి బహుమతీప్రదానం గావించారు. అతిథులుగా పాల్గొన్న నాయకులు ప్రసంగిస్తూ ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవలందించిన బొమ్మిరెడ్డి కుటుంబం తమ హాస్పిటల్ ద్వారా ప్రజలకు వైద్యసేవలందిస్తున్నారని, తారక్‌నాథ్‌రెడ్డి తండ్రి డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి వైద్యులుగా, ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవలందించారని వారు పేర్కొన్నారు. తారక్‌నాథ్‌రెడ్డి తల్లి డాక్టర్ షకీలా వైద్యసేవలందించడం తోపాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వమిస్తుంటారన్నారు. తారక్‌నాథ్‌రెడ్డి కూడా అనేక సామాజికసేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ పలువర్గాల ప్రజాదరణ పొందుతున్నారని, డివైఎఫ్ఐ ఆటలపోటీలకు కూడా తగిన చేయూతనిస్తున్నారని వారు కొనియాడుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తారక్‌నాథ్‌రెడ్డిని శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, సిఐటియు, ఇతర అనుబంధ సంఘాల నాయకులు జి.శివప్రసాద్, నందా శ్రీనివాసులు, జిలాని, షేక్ సంధాని, హెచ్.హరికృష్ణ, కావాటి సురేష్, ఆళ్ళ హజరత్తయ్య, మహేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో మహిళ ఆత్మహత్య

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** చిన్న మనస్పర్థలు, కుటుంబ కలహాల నేపథ్యంలో క్షణికావేశంలో ఒక మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నగరంలో శుక్రవారం చోటుచేసుకుంది. వెంకటగిరికి చెందిన చెంచయ్య, రాజేశ్వరి(40) దంపతులు నగరంలోని మధ్వపతి వారి వీధిలో నివాసముంటున్నారు. వీరికి సురేష్, శ్రావణి అని ఇద్దరు పిల్లలు ఉన్నారు. చెంచయ్య సమీపంలోని ఒక అపార్ట్మెంట్లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. భార్యాభర్తల మధ్య గత కొంతకాలంగా నగదు లావాదేవీలు విషయంలో చిన్న చిన్న ఘర్షణలు జరుగుతుండేవి. ఈ క్రమంలో చెంచయ్యపై అలిగి రాజేశ్వరి రాజేశ్వరి కొద్దిరోజుల కిందట వెంకటగిరి వెళ్లిపోయారు. తిరిగి గురువారం రాత్రి నెల్లూరు కి వచ్చిన రాజేశ్వరి తమ ఇంట్లో మహిళలలో దుస్తులు ఉండడాన్ని గమనించి భర్త, కుమారులు ఇద్దరితో గొడవపడ్డారు. అనంతరం చెంచయ్య నిద్రకు ఉపక్రమించగా, సురేష్ తల్లితో గొడవపడి బయటకు వెళ్ళిపోయాడు. వెంటనే ఇంట్లోకి వెళ్లిన రాజేశ్వరి చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇంటికి తిరిగి వచ్చిన సురేష్ తన తల్లి ఉరివేసుకు ఉండడాన్ని గమనించి, తండ్రితో కలిసి ఆమెనుకెందుకు దించి సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించగా, సురేష్ ఫిర్యాదు పై చిన్న బజారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కురుగొండ్లకి సోదర వియోగం

▶▶ రాపూరు టీడీపీ నేతల పరామర్శ

**రాపూరు, మేజర్‌న్యూస్ :** వెంకటగిరి ఎమ్మెల్యే కూరుగొండ్ల రామక్రిష్ణ సోదరుడు, కురు గొండ్ల శేఖర్ నిన్న రాత్రి గుంటూరులో మృతి చెందారు. తన నివాసంలో భోజనం చేసిన వెంటనే గుండెపోటుతో కుప్పకూలడంతో కుటుంబ సభ్యులు సమీపంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మరణించారు. మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే కురుగోండ్ల గుంటూరుకు చేరుకొని మృత దేహాన్ని తమ స్వగ్రామమైన దక్కిలి మండలం కమ్మపాలెం గ్రామానికి తీసుకొచ్చారు. విషయం తెలుసుకున్న రాపూరు తెదేపా నాయకులు కార్యకర్తలు కమ్మపాలెం చేరుకొని ఎమ్మెల్యేని పరామర్శించారు.



## నేడు రాపూరులో సర్వసభ్య సమావేశం



**రాపూరు, మేజర్ న్యూస్ :** శనివారం ఉదయం 11 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సర్వసభ సమావేశం నిర్వించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి భవానీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో మండలంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు గురించి, ప్రభుత్వ శాఖలపై రివ్యూ చేస్తామని, ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, జడ్పిటిసి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అందరూ తప్పక పాల్గొనాలని కోరారు.

## నేడు ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్నదానం



**రాపూరు, మేజర్‌న్యూస్ :** శనివారం ఉదయం 10గంటలకి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్బంగా రాపూరు పట్టణంలోని మండలపరిషత్ కార్యాలయం ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహపటంకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని, తదుపరి అన్నదానం కార్యక్రమం జరుగుతుందని, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ నాయకులు అనుబంధ కమిటీలు కార్యకర్తలు, అభిమానులు తప్పక పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలచిందిగా మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న పమిడి రవికుమార్ చౌదరి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం మనుబోలుపాడుకు చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. శుక్రవారం లక్ష రూపాయలు చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. సభ్యత్వ కార్డును కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిచేతుల మీదుగా ఆయన అందుకున్నారు. శాశ్వత సభ్యత్వం తీసుకున్న రవికుమార్ చౌదరిని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అభినందించారు.

## 20న దివ్యాంగులు, వయోవృద్ధుల క్యాంపును సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీవో ప్రసన్న కుమారి

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ సంస్థ, సంయుక్త ప్రాంతీయ కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యంలో వికలాంగులకు, వయోవృద్ధులకు ఈనెల 20వ తేదీన ఉదయం 10.00 గంటలకు ఏఎస్ పేట ఎంపీడీవో కార్యాలయంలో క్యాంపు నిర్వహించబడునని ఎంపీడీవో ప్రసన్నకుమారి తెలిపారు. ఈ క్యాంప్ నందు మూడు చక్రాలు బండ్లు, వినికిడి యంత్రాలు, వీల్ చైర్‌లు మొదలగు ఉపకరణాలు పంపిణీ కొరకు అర్హులయిన వారిని ఎంపిక చేయబడునని ఆమె తెలిపారు. సదరు క్యాంపుకు వచ్చే వికలాంగులు సదరం సర్టిఫికెట్, రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, యుడీఐడీ కార్డు మరియు వయో వృద్ధులు రేషన్ కార్డ్, ఆధార్ కార్డ్, 2 ఫోటోలు తీసుకొని రావలెనని ఎంపీడీవో ప్రసన్నకుమారి కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డెంగ్యూ అనుమానిత ప్రాంతాల్లో సర్వే



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఫ్రైడే డ్రై డే, అనుమానిత డెంగ్యూ కేసు ప్రాంతాల్లో ఫీవర్ సర్వేను శుక్రవారం నిర్వహించారు. ఈ సర్వేలో జిల్లా సహాయ మలేరియా అధికారి వి.నాగార్జున రావు నెల్లూరులోని వేదయపాలెం పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోని సప్తగిరి కాలనీలో అనుమానిత డెంగ్యూ కేసు ప్రబలిన ప్రాంతంలో లార్వా సర్వే, ఫీవర్ సర్వే కార్యక్రమాలను పరిశీలించారు. ఇంటి పరిసరాలలో అనవసరపు నీటి నిలువలను లేకుండా చూసుకొని దోమల పెరుగుదల జరగకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యుఓలు ఆరోగ్య కార్యకర్తలు ఆశాలు పాల్గొన్నారు.

# సాతానుపల్లిలో ముగిసిన టోర్నమెంట్స్






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడు మజరా సాతానుపల్లిలో యూత్ ఆధ్వర్యంలో ఎస్‌పిలీగ్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించిన క్రికెట్‌టోర్నమెంట్స్ శుక్రవారం ముగిశాయి. గత 10 సంవత్సరాలుగా ఎస్‌పిఎల్, యువత క్రికెట్‌టోర్నమెంట్స్ నిర్వమిస్తుండగా ఈదపా కూడా ఈనెల 11వ తేదీన పెద్దఎత్తున క్రికెట్ పోటీలను రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, సోమశిల ఉత్తరకాలువ వైస్‌చైర్మెన్ పూనుగుంట ధనుంజయ, సీనియర్ న్యాయవాది నందా ఓబులేశు తదితరులు ప్రారంబించారు. ముగింపుసభలో అతిధిగా పాల్గొన్న దావా పెంచలరావు మాట్లాడుతూ.. ఆటలు, క్రీడలు దేహదారుఢ్యాన్ని పొంపొందిస్తాయని, ఆరోగ్యం సమకూరుస్తాయని, క్రమశిక్షణ అలవరుస్తాయని, మానసికప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. సాతానుపల్లిలో ప్రతి ఏటా సంక్రాంతి సందర్భంగా సాతానుపల్లియూత్ ఆధ్వర్యంలో ఎస్‌పిఎల్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుండడం అత్యంత అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఈపోటీలను నిర్వహించేందుకు యధావిధిగా తనవంతుగా సంపూర్ణసహకారమందిస్తానని దావా పేర్కొన్నారు. సోమశిల ఉత్తరకాలువ వైస్‌చైర్మెన్ పూనుగుంట ధనుంజయ మాట్లాడుతూ.. ప్రతిఏటా సంక్రాంతి సందర్భంగా తాము క్రికెట్‌టోర్నమెంట్స్‌ను నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈదపాపోటీల్లో 30టీమ్‌లు పోటీల్లో పాల్గొంటున్నాయని, విన్నర్స్‌కు తెలుగుదేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్న బాబు సమకూర్చనున్న 50వేలరూపాయల నగదుబహుమతిని, రన్నర్స్‌కు ధనుంజయ, దావా పెంచలరావు 25వేల రూపాయలను బహుమతిగా సమకూర్చారు. ఈపోటీల్లో కరటంపాడు టీమ్ విన్నర్స్‌గా, వాసిలి టీమ్ రన్నర్స్‌గా నిలిచారు. విన్నర్స్‌కు పతకాన్ని, 50వేల రూపాయల నగదును దావా పెంచలరావు, నందా ఓబులేశు చేతులమీదుగా అందజేశారు. రన్నర్స్‌కు పతకాన్ని, 25వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో అండమాన్‌నికోబార్ మాజీకనల్టెంట్ జ్యోతిగిరి, కరటంపాడు సర్పంచ్ పూనుగుంట రేవతి, టిడిపి మైనారిటీ నాయకులు నజీర్, పూనుగుంట జగదీష్, నలతోటి కిరణ్, గంధం వెంకట్రామయ్య, మైలు దొరస్వామి, పూనుగుంట శ్రీరాములు, దివానపు రమణయ్య, నరశింహరావు, పేరం ప్రవీణ్, పి.నరేష్, పూనుగుంట రవిచంద్ర, దాసరి వెంగబాబు, క్రీడాకారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కిశోరవికాసం విద్య, ఆరోగ్యం, భద్రతలకు సోపానం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కిశోరవికాసం 18సంవత్సరాలలోపు బాల,బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రతలకు సోఫానమని పలువురు అతిధులు పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరులోని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో పి.సునీలత ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్యకార్యకర్తలు తదితరులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా సిడిపివో సునీలత, అతిధులుగా హాజరైన స్తానిక ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్, సీఐ గంగాధర్, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, మహిమలూరు, ఆత్మకూరు పిహెచ్‌సిల వైద్యాధికారిణిలు డాక్టర్ అనూషా, డాక్టర్ అస్మా, క్రెడ్ స్వచ్ఛందసంస్థ ప్రతినిధి వాగాల శ్రీహరి, కాలేజి లెక్చరర్ వై.మెర్సీ తదితరులు ప్రసంగించారు. కిశోరబాలబాలికలకు అన్ని అంశాలపట్ల తగిన అవగాహన పెంపొందించి చైతన్యవంతులను చేస్తే వారు విద్య, ఆరోగ్యం, భద్రత అంశాల్లో తగిన ప్రయోజనం పొందగలరన్నారు. ఈవయసులో వచ్చే శారీరక, మానసిక మార్పులకనుగుణంగా వ్యవహరించాల్సిన నియమాలు, విధానాలను గురించి వారు వివరించారు. బాల్యవివాహాల వలన కలిగెడి అనర్ధాలు, నష్టాల గురించి కూడా కిశోరబాలబాలికలకు శిక్షణ పొందిన వారు అవగాహన కల్పించాలని, వారిలో తగిన చైతన్యం పొందేలా జాగృతపరచాలని అతిధులు సూచించారు. కిశోర ప్రాయంలో తగిన జాగ్రత్తలు తీసుకునేలా వారి వికాసం పెంపొందేలా ప్రభుత్వం దృష్టి సారించిందని, అందుకుగాను ప్రత్యేకంగా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని వారు పేర్కొన్నారు. భారతదేశంలో 20శాతం కిశోరబాల బాలికలు ఉన్నారని, వారు తగిన అవగాహన లేక ఇబ్బందులకు గురవుతున్నారని, అందువలన వారిలో చైతన్యం పెంపొందించి విద్యావంతులుగా, ఆరోగ్యవంతులుగా ఉంటూ తగిన భద్రత పొందగలరన్న లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం రూపొందించిందన్నారు. శిక్షణ పొందినవారు గ్రామ, మండలస్థాయిలో 18 సంవత్సరాలోపు వారందరికీ తగిన అవగాహన కల్పించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కె.నారాయణమ్మ, ఎన్.నాగేశ్వరి, కస్తూరి, డి.పద్మావతి, పి.హెచ్‌ఎన్ సుగుణమ్మ, హెచ్‌వి పార్వతి, ఎంపిహెచ్‌యివో ఎస్.సుధాకర్, హెచ్‌వి లలితమ్మ, లీగల్ అడ్వకేటర్ ప్రశాంతి, వెలుగు ఏపిఎం హరి, ఓఎస్‌సి సాధన, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి : పశువైద్యాధికారి

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** పశువైద్య శిబిరాలను పశు, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి, షేక్ తాహా అన్సారి కోరారు. శుక్రవారం ఆయన ఒక సమావేశంలో మాట్లాడుతూ.. ఈనెల 20వ తేదీ నుండి 31 వరకు మండలంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు, నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రతి రోజులో రెండు గ్రామాల్లో ఈ క్యాంపులు నిర్వహిస్తామన్నారు. ఈ పశు క్యాంపులో దూడలకి, పశువులకు, గొర్రెలకు, మేకలకు, నట్టల నివారణ చేస్తామన్నారు. అలాగే సీజనల్ వ్యాధులకి టీకాలు, వేస్తామన్నారు. అలాగే గర్భకోశ వ్యాధి పశువులకు, చూలు కట్టని పశువులకు చికిత్స చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ పశు వైద్య శిబిరాలను మండలంలోని పాడి పశు రైతులు, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నవోదయ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల్లో శనివారం జరిగే నవోదయ ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నీ ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు తెలిపారు. ఆయన శుక్రవారం తన కార్యాల యంలో విలేకర్లతో మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాల్లోని పరీక్షా కేంద్రానికి 284మంది విద్యార్ధులు పరీక్షకు హాజరవుతారన్నారు. పరీక్షల నిర్వహణకు 11గదులు ఏర్పాటుచేసి 11 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ఈ పరీ క్షల చీఫ్సూపర్నెంట్ పాఠశాల హెచ్‌ఎం బాలకేశవులు, డిపార్ట్మెంట్ అధికారిగా యమునాలక్ష్మి వ్యవహరిస్తారన్నారు. పరీక్షలు 11.30 గంటల నుండి మద్యాహ్నం 1.30 గంటవరకు జరుగుతాయన్నారు. ఇన్విజిలేటర్లు 10గంటలకు కేంద్రానికి చేరు కోవాలన్నారు. విద్యార్ధులు గంటముందుగా రావాలన్నా రు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

## మాతమ్మకు గ్రామ పొంగళ్ళు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో వెలసి ఉన్న గ్రామదేవత మాతా పరమేశ్వరి అమ్మవారుకు శుక్రవారం గ్రామపొంగళ్ల కార్యక్రమం నిర్వహించారు. మేళతాలాలు, మంగళ వాయిద్యాలతో గ్రామస్థులు ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకుని పొంగళ్లు పొంగించి నైవేద్యం అర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూల అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగలో భాగంగా లాస్ట్ పండగ రోజు గ్రామ దేవత మాత పరమేశ్వరి అమ్మవారికి పొంగళ్ళు పెడతారు పిల్లల పెద్దలు భారీ సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటీ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

### జలదంకి సొసైటీ చైర్మన్ రేసులో..

## కరియావుల అప్పలనాయుడు



**జలదంకి, మేజర్‌న్యూస్ :** జలదంకి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సొసైటీ) రేసులో అప్పలనాయుడు పేరు వినిపిస్తుంది. కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన అప్పలనాయుడు రైతు కుటుంబంలో జన్మించారు. గ్రామంలో టీడీపీ నాయకునిగా పనిచేస్తు మంచి నాయకుడిగా పేరు పొందారు. జలదంకి మండల రాజకీయాలలో కూడా అందరితో కలిసి మెలిసి ఉంటూ వివాదరహితుడుగా మంచి పేరు సంపాదించారు. జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల గెలుపు కోసం మండలంలోని 17 పంచాయతీల్లో పర్యటిస్తూ వర్గ విభేదాలను పరిష్కరిస్తూ అందరిని ఏకతాటిపైకి తీసుకొచ్చి తనదైన శైలిలో పార్టీ విజయానికి దోహదపడ్డారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో అప్పలనాయుడుకే జలదంకి మండల సొసైటీ చైర్మన్ పదవి దక్కుతుందని మండలంలోని పలువురు టీడీపీ నాయకులు చెబుతున్నారు.

## సీడీపీఓ బాధ్యతల స్వీకరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి అంగన్వాడీ ప్రాజెక్టు ఇన్‌చార్జ్ సీడీపీఓగా టి.శారద శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె కావలి ఏసీడీపీఓగా పనిచేస్తూ ఇక్కడ ఎఫ్‌ఏసీగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అందరి సహకారంతో మంచిగా తీర్చి దిద్దుతానన్నారు. ప్రాజెక్టు పరిధిలోని లబ్దిదారులందరికి అంగన్వాడీ సేవలందేలా తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రాజెక్టు పరిధిలోని కార్యకర్తలు, ఆయాలు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు.

# కిషోరి వికాసంపై శిక్షణ కార్యక్రమం




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేటలోని వెలుగు కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిషోరి బాలిక వికాసం పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఎస్ పేట ఎంపీపీ బోయిళ్ళ పద్మజారెడ్డి ఎంపీడీవో ప్రసన్న కుమారి ఆత్మకూరు డివిజన్ సీడీపీఓ పి.సునీలత, ఎంఈఓ డి.సాయి ప్రసాద్, ఏపీఎం సతీష్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బి.పద్మజారెడ్డి మాట్లాడుతూ.. ప్రధానంగా కౌమార దశ అందులో వచ్చే మార్పులు ఋతుస్రావం వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో ప్రసన్నకుమారి మాట్లాడుతూ.. సంపూర్ణ ఆహారం ఆరోగ్యం నాణ్యమైన విద్య లింగ వివక్షత లైంగిక వేధింపుల నుంచి రక్షణ తదితర అంశాలపై వివరించారు. అలాగే సీడీపీఓ సునీలత మాట్లాడుతూ.. బాల్యవివాహాలను అరికట్టుట అక్రమ రవాణా నుండి రక్షణ పొందడానికి ఆత్మ రక్షగా నైపుణ్యాలు పెంపొందించుకోవడం సమాజంలో తన గుర్తింపును పొందుటకు తగిన నైపుణ్యం ఉపాధి కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం ఎంఈఓ డి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. బాల్యవివాహాల వలన కలిగే నష్టాలను వివరించారు. బాల్య వివాహాలను అరికట్టాలని సూచించారు. నాణ్యమైన విద్య కలిగి ఉండాలని పేర్కొన్నారు. 9 అంశాలపై కిషోరి వికాసం ఆధారపడి ఉందని తెలియజేశారు. శిక్షణ తీసుకున్న ప్రతి ఒక్కరూ గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే ఈ సందర్భంగా భేటీ బచావో బేటి పడావో పలు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వెలగపాటి వెంకటేశ్వర్లు, ఎస్‌ఓసి ప్రశాంతి, ఏఎస్ పేట మండల ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి.కస్తూరి, పి.విజయలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఎస్‌కెఎస్‌లు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి పై ఎన్జీవోలకు అవగాహన




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్జీవో లకు శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య శాఖ అధికారిని డాక్టర్ వి.సుజాత అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లాలో కుష్టి వ్యాధిపై పనిచేస్తున్న వివిధ స్వచ్ఛంద సంస్థలు పాల్గొని తమ వంతు కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఐటి అనే స్వచ్ఛంద సంస్థ కుష్టు వ్యాధి పై తాము చేస్తున్నటువంటి కార్యక్రమాలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఖాదరవల్లి జిల్లా కుష్టు, టీబి అధికారి మాట్లాడుతూ.. జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు చేయవలసిన పనులు గురించి ఈనెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగు ఎల్సిడిసి కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల యొక్క పాత్రను చేయవలసిన విధులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుష్టు శాఖకు సంబంధించిన సిబ్బంది డిస్ట్రిక్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు నరసింహులు ప్రసాద్ ఆచారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సంబంధించినటువంటి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతికి తరలి రండి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మాత్యులు ఆనంరామ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 18న శనివారం ఉదయం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వావిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి కార్యక్రమం ఏఎస్ పేట మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు నిర్వహించనున్నట్లు టీడీపీ నేతలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఉదయం 9:30 గంటలకు ఏఎస్ పేటలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళులు అర్పించి వారిని స్మరించుకోవడం జరుగుతుందని తెలిపారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఏఎస్ పేట మండలంలో అన్ని గ్రామాల్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అందరు పాల్గొని పైకార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా టీడీపీ మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు కోరారు.

### పడినప్పుడే ఎలా నిలబడాలో నేర్చుకుంటాం..

## విజేతలకు బహుమతులు అందజేత



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో కేకేఆర్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన టోర్నమెంట్ లో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జీవతమనేది ఒక పోరాటమని, పడినప్పుడే ఎలా నిలబడాలో నేర్చుకుంటామని, కెకెఆర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మినీ క్రికెట్ టెన్నిస్ బాల్ టోర్నమెంట్ విజేతలకు గురువారం రాత్రి ఆయన బహుమతులను అందజేశారు. విజేతలైన టీమ్, తన పొలిటికల్ టీమ్ కలిసి సరదాగా క్రికెట్ ఆడారు. క్రీడలలో గెలుపోటములు సహజమని, గెలిస్తే గర్వపడటం, ఓటమి చెందితే కుంగి పోవడం చేయరాదన్నారు. మనసును ఏకాగ్రతగా ఉంచుకుంటే విజయం లభిస్తుందని తెలిపారు. కష్టాన్ని ఇష్టంగా మలచుకుంటే దేన్నైనా సాధించవచ్చని తెలిపారు. కష్టపడందే విజయం దక్కదన్నారు. జీవితంలో ఏదైనా మొదట సుఖాన్ని ఇచ్చేది చివరకు దుఖాన్ని మిగులుస్తుందని, అదే కష్టాలతో ప్రారంభం అయితే విజయాలతో, సుఖాలతో ముగుస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటమి నుండి గుణపాఠం నేర్చుకొని విజయానికి నాంది పలకాలని కోరారు. టోర్నమెంట్ నిర్వహించిన నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, స్థానిక వార్డు ఇంచార్జి ప్రళయకావేరి మల్లికార్జున, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మర్రిపాడులో ఎన్టీఆర్ వర్ధంతి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు సెంటర్లో శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నటసార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను జరుపుతున్నట్లు మర్రిపాడు టీడీపీ మండల అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఆయన చేసినటువంటి సేవలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందువలన మండలంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులతోపాటు బీజేపీ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పేర్కొన్నారు.

## ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డికి సత్కారం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డిని నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఏ.జయప్రకాష్ శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జయప్రకాష్ మాట్లాడుతూ.. సురేష్ రెడ్డి రాష్ట్రీయ స్వయంసేవక సంఘంలో చేరి సమాజ సేవ చేయటంలో ప్రముఖ పాత్ర వహించాడన్నారు. విద్యార్థి నాయకుడిగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకుడిగా విద్యార్థులకు సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రస్థాయిలో అధికార ప్రతినిధిగా రాష్ట్ర కార్యదర్శిగా జిల్లా అధ్యక్షుడిగా వివిధ పదవులు నిర్వహించారన్నారు. కిసాన్ సంఘంలో ప్రముఖపాత్ర నిర్వహిస్తూ కేంద్రస్థాయిలో సాల్ట్ బోర్డ్ తదితర సంస్థల్లో ఉన్నత పదవులు నిర్వహించాడని ఆయన ప్రశంసించారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేరాలని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేత



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముసునూరు వారి పాలెం గ్రామపంచాయతీలో నిర్వహించబడిన వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం కార్యక్రమం జరిగినట్లు శుక్రవారం నిర్వాహకులు తెలియజేశారు. పండుగ సందర్భంగా ఈ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు ప్రధాన కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం నాయకులు చేపట్టారు. స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రవికుమార్ రెడ్డి, నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సురేష్‌బాబు, మండల నాయకులు సంయుక్తంగా క్రీడాకారులకు ఈ బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికార పార్టీ నాయకులు మాట్లాడారు. వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు ప్రశాంతంగా జరగడం సంతోషకరంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని కూటమి ప్రభుత్వం నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మిరప పంటకు.. వైరస్!



**వాతావరణ పరిస్థితులు మిరప రైతులను నిలువునా ముంచేస్తోంది. రోజు రోజుకీ పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా పంటకు వైరస్ సోకి పెట్టుబడులను రెట్టింపు చేస్తున్నాయి. దీంతో గణనీయంగా దిగుబడి కూడా తగ్గిపోతుంది. మార్కెట్లో కూడా ధర అంతంత మాత్రమే ఉండడంతో మిరప రైతు కుమిలిపోతున్నాడు. వైరస్ సోకడంతో ఆ రైతుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ పరిస్థితి ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు, అనంతసాగరం మండలాల్లో మిరప రైతుల పరిస్థితి. వివరాల్లోకెళ్తే..**

▶ పెరుగుతున్న పెట్టుబడులు ▶ దిగుబడి అంతంత మాత్రం ▶ ధర లేక రైతు కుదేలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని మర్రిపాడు, అనంతసాగరం మండలాల్లో దాదాపు 2000 ఎకరాల్లో మిరప పంటను రైతులు సాగు చేస్తుండేవారు. కానీ ప్రస్తుతం 1000 ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. అయితే వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో పంటకు వైరస్ సోకింది. పంటకు ప్రధానంగా నల్లతామర పురుగు, తెల్లదోమ వైరస్ సోకడంతో రైతులు ఏ పురుగు మందులు వాడాలో కూడా తెలియక తనమునకులవు తున్నారు. ఈ పంటను మర్రిపాడు మండలంలో పడమటినాయుడుపల్లి, కుంటనీళ్లపాడు, అనంతపురం, కదిరినాయుడు పల్లి, చుంచులూరు, మర్రిపాడు, సింగనపల్లి, కంపసముద్రం, నందవరం గ్రామాల్లో సాగు చేస్తుండగా అనంతసాగరం మండలంలో బొమ్మవరం, అగ్రహారం, చాపురాళ్లపల్లి, యాకర్లపాడు, గోగులపల్లి, కామిరెడ్డి పాడు, చిలకమర్రి తదితర గ్రామాల్లో సాగు చేస్తున్నారు. అయితే ఏడాదికి ఏడాది పంటకు రెట్టింపు పెట్టుబడులు అవుతుండడంతో సాగు విస్తీర్ణంలో కూడా వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తోంది. కారణం పెట్టుబడుకు తగ్గ ధర పలకపోవడమే.

## ఎకరాకు లక్షకు పైనే పెట్టుబడి

ఒక ఎకరాలో మిరప పంటను సాగు చేయాలంటే లక్ష నుంచి 1,20,000 వరకు ఖర్చు అవుతున్నట్లు సాగుదారులు చెబుతున్నారు. వైరస్ దాడితో పెట్టుబడులు అధిగమవుతున్నాయని ప్రతి మూడు రోజులకు ఒకసారి 2000 రూపాయల నుంచి 4 వేల వరకు ఖర్చు అయ్యే పురుగు మందులు వాడాల్సిన పరిస్థితి ఉన్నట్లు రైతులు వాపోతున్నారు. ప్రస్తుత ఏడాది నల్ల తామర పురుగు తెల్ల దోమ ఉధృతి తగ్గకపోవడంతో ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పంటను వదిలి వేసినట్లు తెలుస్తోంది. మిగిలిన గ్రామాల్లో తొలి కోత వచ్చినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం మనము (11 కేజీల 2500 గ్రాములు) ధర 200 రూపాయలు పలుకుతుండగా ఆశించిన స్థాయిలో దిగుబడి రాక సాగు పై పెట్టిన ఖర్చు ఎలా రాబట్టుకోవాలో అర్థం కాక అన్నదాతలు ఆందోళనలో పడ్డారు. ఏది ఏమైనాప్పటికీ మిరప రైతు ప్రస్తుత ఏడాది నష్టాలు ఊబిలో కోరుకపోక తప్పడం లేదు అని రైతులు చర్చించుకుంటున్నారు.



# అన్న క్యాంటీన్ల నిర్వహణ తీరు మెరుగుపరచండి



**- కమిషనర్ సూర్య తేజ**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 7 అన్న క్యాంటీన్లను నిరంతరం పర్యవేక్షిస్తూ వాటి నిర్వహణ తీరును మెరుగుపరచాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. అన్న క్యాంటీన్ల నోడల్ అధికారులు, క్యాంటీన్‌ల నిర్వాహకులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ పరిధిలో పాత మున్సిపల్ ఆఫీస్, తడికల బజార్ కూడలి, ఇందిరా భవన్ రోడ్డు, ఫిష్ మార్కెట్, వెంగళరావు నగర్, మద్రాసు బస్టాండ్, రామ లింగాపురం కూడలి ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి ప్రజలకు మూడు పూటలా ఆహారాన్ని అందిస్తున్నామని తెలియజేశారు. అన్న క్యాంటీన్లలో క్వాలిటీ, క్వాంటిటీలను మెరుగుపరిచి, ఆహారంలో రుచి శుచి ఉండేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్నా క్యాంటీన్‌ల నిర్వాహకులు ప్రతీ క్యాంటీన్‌లో తప్పనిసరిగా 7 మంది సిబ్బంది ఉండేలా చూసుకోవాలని, తయారీ ప్రాంతం నుంచి క్యాంటీన్‌లకు సరఫరా చేసేందుకు, క్యాంటీన్లో ప్రజలకు వడ్డించేందుకు అవసరమైన మేరకు సిబ్బందిని పెంచుకోవడంతోపాటు తోపులాటలు జరగకుండా సెక్యూరిటీ ఏర్పాట్లను పర్యవేక్షించా లని కమిషనర్ సూచించారు. సిబ్బంది హాజరు పట్టిక, విజిటర్స్ హాజరు పట్టిక, ఫిర్యాదుల పట్టికలను ప్రతి క్యాంటీన్‌లో ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అన్ని క్యాంటీన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ విభాగం ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి క్యాంటీన్లో స్వచ్ఛమైన తాగునీరు కోసం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత, ఎప్పటికప్పుడు ఆహారపు ప్లేట్లను శుభ్రపరచడం, ఆహారం అందించే వేళలను రద్దీ మేరకు పెంచడం, ఎక్కువ ఆహారం అవసరమైన క్యాంటీన్‌కు ఎక్కువ మొత్తంలో సరఫరా చేయడం వంటి అంశాలపై దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసు విభాగం వారి సహకారంతో అన్ని క్యాంటీన్లలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్న క్యాంటీన్ల నిర్వహణకు సంబంధించిన ఏ ఒక్క అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఏవైనా సమస్యలు ఉంటే తప్పనిసరిగా తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు చెన్నుడు, ఇనాయతుల్లా, వేణు, రహంతూ జానీ, డాక్టర్ చైతన్య, శ్రీనివాసులు, శేషగిరి రావు, క్యాంటీన్‌ల నిర్వాహకులు గణేష్, అనిల్, సాయి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార శాఖ డైరీ ఆవిష్కరణ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సహకార శాఖ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ అమరావతి 2025 సంవత్సరం డైరీని నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఐఏఎస్, 17వ తేదీ శుక్రవారం తన ఛాంబర్ నందు ఆవిష్కరించారు. సహకార శాఖ డైరీ నందు సహకార శాఖ అధికారులకు రోజు వారి విధి నిర్వహణకు సంబంధించిన సమాచారంతో ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సహకార శాఖ అధికారి బి.గుర్రప్ప నెల్లూరు సహకార శాఖ గురించి జిల్లా నందలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో పూర్తి దశలో ఉన్న కంప్యూతీకరణ గురించి వివరించారు.



సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాలెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9963827227

# రాజరాజేశ్వరి అమ్మవారి దర్శనానికి సోమిరెడ్డి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్టలో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం అమ్మవారికి భక్తులు రాహుకాల పూజలు రాహుకాల దీపాలు వెలిగించి అమ్మవారిని దర్శించుకుని ఉచిత ప్రసాద వినియోగం స్వీకరించుట జరిగినది. శుక్రవారం అమ్మవారికి పర్వదినం సందర్భంగా శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సర్వేపల్లి ఎమ్మెల్యే అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి ఆలయ మర్యాదలతో మంగళ వాయిద్యములతో ఘన స్వాగతం పలికి శ్రీ సుందరేశ్వర స్వామి శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు ఆశీర్వచనం చేసి పట్టు వస్త్రములు తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. అనంతరం సాయంత్రం 6 గంటలకు వేద పారాయణం ఆరున్నర గంటలకు స్వర్ణ మేళం రాత్రి 7:30 గంటలకు కుంభహారతులు, 8 గంటలకు పల్లకి సేవ కార్యక్రమం జరిగినదని సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి కొవ్వూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు.

# ముగ్గులు పోటీల్లో విజేతలకు బహుమతులు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని కొత్త ఎస్సీ కాలనీలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలను ఎంపిక చేశారు. విజయం సాధించిన మహిళలకు బహుమతులు పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. అధికార పార్టీ నాయకులు మల్లికార్జున్ యాదవ్‌తోపాటు అనుబంధ విభాగాల నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

